జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శనివారం | 13-07-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 70 పేజీలు: 8 వెల : రూ.7





## తెలుగు తమ్ముళ్ల.. బరితెగింపు

**✻ రోజురోజుకూ పెరుగుతున్న దాష్టికాలు ✻ వైసీపీకి చెందిన వారి ఆస్తులపై దాడులు ✻ హడలిపోతున్న వైసీపీ శ్రేణులు ✻ తెలుగుతమ్ముళ్లు భయపెట్టడంతో పోర్టు నుంచి 17 మంది తొలగింపు**

**శ్రీకాకుళం, జులై 12 (వార్త):** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలుగు తమ్ముళ్లు కొందరు బరితెగించి ప్రవర్తిస్తున్నారన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. వైసీపీ నేతలకు చెందిన ఆస్తులపై దాడులకు పాల్పడుతున్నారని మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు బహిరంగ విమర్శలు చేశారు. వైఎస్ఆర్ జయంతి రోజున పార్టీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ అయితే టీడీపీ శ్రేణులు దాడులకు పాల్పడితే గట్టిగానే బుద్ధి చెబుతామని కూడా వార్నింగ్ ఇచ్చారు. మందస మండలంలోని హరిపురంలో వైసీపీ సానుభూతిపరుడికి చెందిన ఓ షాపును కొందరు అగంతకులు దహనం చేశారు. ఇది తెలుగు దేశం పార్టీ శ్రేణులే చేశారని షాపు యజమాని, వైసీపీ సానుభూతిపరుడు బహిరంగంగానే చెబుతూ పీఎస్‌లో కేసు కూడా పెట్టారు. తాము అటువంటి దుశ్చర్యకు పాల్పడలేదని టీడీపీ శ్రేణులు కూడా మీడియా ముందు ప్రకటించారు. ఇక పలాసలో ఏకంగా మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబుపై టీడీపీ నేత దాడి చేసిన విషయం తెలిసిందే. అయితే తాను దాడి చేయలేదని, అతడిని ఇతరుల నుంచి రక్షించానంటూ ప్రెస్‌మీట్ పెట్టి మరి చెప్పడం గమనార్హం. రణస్థలం మండలం నారువలో ఓ వైసీపీ నేతకు చెందిన కారును తగులబెట్టారు. ఇక సంతబొమ్మాళిలో మాజీ ఎంపీటీసీ కొన్న శ్రీరాములు చెందిన సోలార్ ప్లేట్లను గుర్తు తెలియని వ్యక్తులు గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత ధ్వంసం చేశారు. ఆయన వైసీపీకి చెందిన వ్యక్తి కావడంతో టీడీపీ శ్రేణులే కక్షగట్టి ఇలాంటి పని చేశారని, సోలార్ ప్లేట్లపై ఇనుపరాడ్లతో కొట్టి ధ్వంసం చేశారని బాధితుడు అంటున్నారు. మరో ఉదంతం చూస్తే సంతబొమ్మాళి మండలంలోని నిర్వాసిత గ్రామాలైన మూలపేట, విష్ణుచక్రం గ్రామాలకు చెందిన పలువురు మూలపేట పోర్టులో పనిచేస్తున్నారు. వారిలో 17 మందిని యాజమాన్యం ఇటీవల తొలగించింది. దీంతో శుక్రవారం సర్పంచ్ జీరు బాబూరావు ఆధ్వర్యంలో గ్రామస్థులు పోర్టులోకి ప్రవేశించి ధర్నా చేశారు. 17 మందిని ఎందుకు తొలగించారని గట్టిగానే నిలదీశారు. స్థానిక టీడీపీ నేతలు భయపెట్టడం వల్లే తాము ఆ 17 మందిని తొలగించామని చెప్పారు. సర్వం కోల్పోయిన మాపై రాజకీయ కక్ష సాధింపులు చేయడం ఎంతవరకు సమంజసమని వారంతా నిలదీశారు. తక్షణం తొలగించిన వారిని ఉద్యోగాల్లో నియమించాలని లేకుంటే ఆందోళన పెద్ద ఎత్తున చేస్తామని సర్పంచ్‌తో పాటు గ్రామస్థులు నినాదాలు చేస్తూ పోర్టు ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. కొందరు తెలుగు తమ్ముళ్లు ఇలా అత్యుత్సాహం ప్రదర్శిస్తుండడం పట్ల పార్టీకి చెడ్డపేరు వచ్చే అవకాశం ఉందని ఆ పార్టీ నేతలే తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.







## మందుబాబుల వీరంగం

**శ్రీకాకుళం క్రైం, జులై 12 (వార్త):** శ్రీకాకుళం నగరంలోని డేఅండ్‌నైట్ జంక్షన్ బ్రిడ్జి సమీపాన నాగావళి నది ఒడ్డున ఉన్న స్వర్గధామం దగ్గరలో ఉన్న తోట వద్ద మందుబాబులు వీరంగం సృష్టిస్తున్నారు. ఆ చెట్ల వద్ద మద్యం తాగి చిందులేస్తున్నారు. అటుగా వెళ్లే వారిపై వేధింపులకు గురిచేస్తున్నారు. మద్యం మత్తులో ఏం చేస్తున్నారో వారికి సైతం తెలియడం లేదు. చెట్ల కొమ్మలకు మందు బాటిళ్లను కట్టి వేలాడదీస్తున్నారు. నాగావళి నదికి వెళ్లే రోడ్డుపైనే మద్యం సీసాలు పగులగొట్టి వేస్తున్నారు. పోలీసులు స్పందించి మందుబాబులపై కొరడా విదిల్చాలని పలువురు కోరుతున్నారు.

## వ్యవసాయశాఖ మంత్రిగా అచ్చెన్న బాధ్యతలు

**✻ రైతులకు లబ్ధి చేకూరేలా తొలిరోజే ఆరు ఫైళ్లపై సంతకాలు ✻ అభినందనలు తెలిపిన జిల్లా ఎమ్మెల్యేలు ✻ అమరావతి తరలివెళ్లిన టీడీపీ నేతలు, అభిమానులు**



**టెక్కలి, జులై 12 (వార్త):** ఏపీ వ్యవసాయశాఖ మంత్రిగా కింజరాపు అచ్చెన్నాయుడు శుక్రవారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం అమలుపై తొలి సంతకం చేశారు. అలాగే వ్యవసాయ అనుబంధ శాఖలకు సంబంధించిన మొత్తం ఆరు ఫైళ్లపై సంతకాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వంలో ప్రతి రైతు ఆత్మగౌరవంతో బతకాలనేదే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. వ్యవసాయశాఖలో ఈనెల 23 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం ప్రారంభిస్తామని చెప్పారు. రాష్ట్ర జిడిపిలో 35 శాతం వాటాను సమకూర్చే వ్యవసాయ అనుబంధ శాఖలను గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, ఆ శాఖలకు పూర్వవైభవాన్ని తెచ్చేందుకు శాయశక్తులా కృషి చేస్తానన్నారు. చేపల చెరువులను గత ప్రభుత్వ లాక్కునేందుకు జీవో నెంబర్ 217 జారీ చేసిందని, ఆ జీఓను కూడా రద్దు చేస్తున్నామన్నారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు గొండు శంకర్, మామిడి గోవిందరావు తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అలాగే జిల్లాకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అచ్చెన్నాయుడుని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**జలుమూరు, జులై 12 (వార్త):** చల్లవానిపేట విద్యుత్ సబ్‌స్టేషన్‌లో పరిధిలో మరమ్మతులు, మెయింటెనెన్స్ నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నామని ఏఈ వెంకటేశ్వరరావు శుక్రవారం తెలిపారు. శనివారం ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ చల్లవానిపేట సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నామన్నారు. వినియోగదారులు, వ్యాపారులు తమకు సహకరించాలని కోరారు.

**పలాస:** కాశీబుగ్గ వద్ద గల 33/11కేవీ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ నిర్వహణకు మరమ్మతులు చేపడుతున్న నేపథ్యంలో శనివారం ఉదయం 10 నుంచి నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పలాస డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.ప్రసాద్ ప్రకటనలో తెలిపారు. జీఎంఈ కాలనీ, రామకృష్ణాపురం, పెంటిభద్ర, జయ రామచంద్రపురం, పద్మనాభపురం కాలనీ, నీలాపురం, తాళ్లబద్ర, నర్సిపురం, చిన్నబడం, ఎల్ సి గేటు దిగువ, అంతరకుడ్డ, పెసరపాడు, పాత జాతీయ రహదారి రోడ్డు, కోసంగిపురం, రాజపురం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందన్నారు.

# ఖాదీ రంగం అభివృద్ధికి కృషి చేస్తా

### * రాష్ట్ర చేనేత, జౌళిశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సునీత * ఏఎఫ్‌కెకె సంఘంను సందర్శన

**పొందూరు, జులై 12 (వార్త):** పొందూరు ఖాదీ పరిశ్రమ అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషిచేస్తానని రాష్ట్ర చేనేత, జౌళిశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.సునీత అన్నారు. స్థానిక ఎఎఫ్‌కెకె సంఘంను శుక్రవారం ఆమె సందర్శించారు. తొలుత సంఘం పరిధిలోని మహాత్మా గాంధీ విగ్రహానికి నూలుపోగుల దండును వేసి నివాళులు అర్పించారు. అనంతరం పత్తి నుంచి దారం తీయడం వివిధ ప్రక్రియలు, మగ్గంపై బట్టను నేసే విధానం, తయారైన వస్త్రాలను ఆమె పరిశీలించి కార్మికుల పనితీరును ప్రశంసించారు. సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గుంటుకు కామేశ్వర ప్రసాద్, దండా వెంకటరమణ ఆమెకు పత్తినుంచి దారం తీసే ప్రక్రియలతోపాటు ఖాదీ చరిత్రను వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ వడుకు,నేత కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి సత్వరమే పరిష్కరించేదిశగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. 50ఏళ్లునిండి వడుకు కార్మికులకు పింఛన్ వర్తింపచేసేందుకు తనవంతు కృషిచేస్థానన్నారు.



ఎఎఫ్‌కెకె సంఘం పరిధిలో పనిచేస్తున్న కుటుంబాలకు ప్రభుత్వం నుంచి తగిన ప్రోత్సాహం అందక పోవడంతో ఈ రంగంవైపు నేటితరం రావడంలేదని సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఆమె దృష్టికి తీసుకు వచ్చారు. ఇదేకొనసాగితే ఖాదీ పరిశ్రమ అంతరించిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత రంగానికి రావాల్సిన బకాయిలు సకాలంలో చెల్లించేవిధంగా చర్యలు తీసుకోవాలని పలు చేనేత సొసైటీ ప్రతినిధులు ఆమె దృష్టికి తీసుకు వచ్చాఆరు. చేనేత వస్త్రాలకు డిమాండ్ పెరగాలంటూ నేటితరానికి అనుగుణంగా డిజైన్ల రూపొందించాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా రూ.లక్ష ఎఎఫ్‌కెకె సంఘానికి విరాళం అందించారు. ఈకార్యక్రమంలో చేనేత జౌళిశాఖ అడిషినల్ డైరెక్టర్ కె.శ్రీకాంత్ ప్రభాకర్, ఏడీ సిహెచ్. సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘం అక్రమాలపై దర్యాప్తు చేయాలి



**కంచిలి, జులై12 (వార్త):** కంచిలి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అక్రమాలపై విజిలెన్స్ దర్యాప్తు చేయాలని మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు మాదిన రామారావుతోపాటు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం కంచిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో కంచిలి పీఏసీఎస్‌లో అక్రమాలు జరిగాయని పూర్తిస్థాయిలో జరిపితే దోషులు బయటపడతారన్నారు. ఇచ్చాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ బాబు వ్యవసాయ శాఖ అధికారులతో జరిపిన సమీక్ష సమావేశంలో కంచిలి మండలం నుంచి 20 టన్నుల యూరియా పక్కదారి పట్టినట్లు అధికారులు చెప్పారన్నారు. ఈ పీఏసీఎస్‌లో ఒక్క యూరియా పంపిణీలోనే కాకుండా రుణాలు మంజూరులోనే అవినీతి చోటుచేసుకుందని తెలిపారు. ఈ ఐదేళ్ల పాటు జరిగిన లావాదేవీలపై విచారణ చేపడితే అవకతవకలు బయటపడతాయన్నారు. 20 టన్నుల యూరియా గత ప్రభుత్వానికి చెందిన ఒక నాయకుడు ఒరిస్సా ప్రాంతాలకు తరలించినట్లు విమర్శలు ఉన్నాయన్నారు. దీనిపై వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకువెళతామన్నారు. సమావేశంలో నాయకులు బంగారు కురయ్య,, తమరాల శోభన్ బాబు, పిలక చిన్నబాబు, మద్దిల ఆనంద్, మద్దిల భాస్కరరావు, సనపల కామేష్, గుమ్మడి వెంకట్రావు, పైలాపురుషోత్తం, పైల రామారావు, గరిబుడ్డి మన్మధరావు, తమరాల వెంకటరమణ, జ్ఞానారావు, పూర్ణా, దుబ్బ రామయ్య పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబుతోనే రాష్ట్రం ప్రగతిబాట

**బూర్జ, జులై12 (వార్త):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో రాష్ట్రం ప్రగతి బాట పడుతోందని టీడీపీ నేత పీరుకట్ల విశ్వప్రసాద్ అన్నారు. రాజుపేట గ్రామంలోని తన స్వగృహంలో శుక్రవారం మీడియాతో మాట్లాడారు. టీడీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన 30 రోజుల్లోనే 30 రకాల కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. మెగా డీఎస్సీ, పెన్షన్ల పెంపు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, ఉచిత ఇసుక, భూమి పాసుపుస్తకాలపై రాజముద్ర, తిరుమల ప్రక్షాళన వంటివి నిదర్శనమన్నారు. సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మెగా డీఎస్సీపై తొలి సంతకం చేశారన్నారు. అలాగే పింఛన్లు పెంచి ప్రతినెలా ఒకటో తేదీనే పంపిణీ చేస్తున్నారని తెలిపారు.



# పరశురామ అవతారంలో జగన్నాథుడు



**హిరమండలం, జులై12 (వార్త):** హిరమండలం గుండిచా మందిరంలో పరశురాం అవతారంలో భక్తులకు జగన్నాథ స్వామి దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు సురేష్ పాడి, శ్రీనివాస్ పాడిలు జగన్నా ధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణాధికారి ప్రభాకర్ ఆధ్వర్యంలో సిబ్బంది భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున స్వామి వారిని దర్శించుకున్నారు.



### వామన అవతారంలో స్వామి..

**శ్రీకాకుళం టౌన్:** శ్రీకాకుళం నగరంలోని ఇల్లిసిపురంలో ఉన్న గుండిచా మందిరంలో జగన్నాథ స్వామి శుక్రవారం వామనావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన పూజారి సుభాష్ పండా ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారిని పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకున్నారు. గుండిచా మందిరం ఆవరణలో అన్నసమారాధన చేశారు.






## బైక్‌ను ఢీకొన్న వ్యాన్

**జలుమూరు, జులై 12 (వార్త):** పోలాకి మండలం మబగాం కాలనీకి చెందిన సూర్యనారాయణ ద్విచక్ర వాహనంపై శుక్రవారం జలుమూరు వెళుతుండగా లింగాలవలస గ్రామం వద్ద ఎదురుగా వస్తున్న టాటా మినీ వ్యాన్ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సూర్యనారాయణకు కాలు విరగడంతో పాటు బలమైన గాయమైంది. క్షతగాత్రుడిని 108 వాహనంపై ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు



**నరసన్నపేట/జలుమూరు, జులై 12 (వార్త):** ర్యాంపుల నుంచి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే చర్యలు తప్పవని నరసన్నపేట తహసీల్దార్ పి.కనకారావు హెచ్చరించారు. శుక్రవారం మడపాం పంచాయితీ పరిధిలోని బుచ్చిపేట ఇసుక ర్యాంపును తాహసిల్దార్ పి. కనకారావు, ఏఎస్ఐ ఆసిరి నాయుడు, వీఆర్వో ఎం.అప్పలనాయుడు పరిశీలించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ర్యాంపుల నుంచి రాత్రి సమయాలలో అక్రమంగా ఇసుకను తరలించుకుపోతున్నారని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. అన్ని ర్యాంపుల వద్ద ట్రెంచ్‌లు తవ్వుతున్నామని చెప్పారు. నరసన్నపేట మండలంలోని గెడ్డవానిపేట, లుకలాం, చేనులవలస, బుచ్చిపేట, పోతయ్య వలస, గోపాలపెంట, మడపాం ఇసుక ర్యాంపుల నుంచి ఇసుకను తరలించేందుకు ప్రభుత్వ అనుమతులు లేవన్నారు. అన్ని ర్యాంపుల వద్ద ట్రెంచ్‌లు తవ్వుతున్నామని చెప్పారు.

## వాహనాల చోరీ కేసులో ఇద్దరు అరెస్టు



**ఆమదాలవలస, జులై 12 (వార్త):** మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల వాహనాలు చోరీలు జరగటంపై ఆమదాలవలస పోలీసులు దృష్టి సారించారు. శుక్రవారం తనిఖీల్లో భాగంగా వైఎస్సార్ జంక్షన్ వద్ద బైక్ పై వస్తున్న బొమ్మలాట మహేష్, శ్రీనివాసరావును పోలీసులు అదుపులో తీసుకున్నారు. బైకులకు సంబంధించి ఎటువంటి ఆధారాలు చూపకపోవడం, పొంతన లేని సమాధానాలు చెప్పటంతో గట్టిగా ప్రశ్నించడంతో పలు బైకులు దొంగతనం చేసినప్పుడు వెల్లడించారు. మెట్టెక్కివలస, పెద్ద జొన్నవలస, ఎచ్చెర్లలో సుమారు ఆరు వాహనాలు దొంగలించినట్లు పోలీసుల పరిశీలనలో వెల్లడయింది. బొమ్మలాట మహేష్‌ది శ్రీకాకుళంలోని మంగువారితోట కాగా, శ్రీనివాసరావుది మొండేటి వీధి అని ఆమదాలవలస సీఐ దివాకర్ యాదవ్ తెలిపారు. వీరిపై ఇప్పటికే శ్రీకాకుళం, లావేరు, నరసన్నపేట పోలీస్‌స్టేషన్‌లో కేసులు ఉన్నాయని ఎస్ఐ కె.వెంకటేష్ తెలిపారు. ముద్దాయిలపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించామన్నారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## దోయి సాగరం ఆక్రమణల పరిశీలన

**పలాస, జులై 12 (వార్త):** కాశీబుగ్గ అక్కుపల్లి రోడ్డు సర్వే నెంబర్ 243 లో ఉన్న దోయి సాగరం ఆక్రమణను శుక్రవారం పలాస తహశీల్దార్ ఎస్ ఎస్ వి ఎస్ నాయుడు పరిశీలించారు. చెరువులో భూ ఆక్రమణలు జరిగినట్లు టిడిపి, జనసేన నాయకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయన తన బృందంతో దోయి సాగరాన్ని పరిశీలించారు. దీని పై జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆయన వెంట ఆర్ఐ నిరంజన్, వీఆర్వోలు ఖగేశ్వరరావు, రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



### సర్వే నెంబరు 143లో..

# ఆక్రమణలు తొలగించండి

### రైతు సంఘ నాయకుల డిమాండ్

**పలాస, జులై 12 (వార్త):** పలాస మండలం రామక్రిష్ణాపురం సమీపంలో ఉన్న ఉజ్జుడుమెట్టకు ఆనుకొని సర్వే నెంబర్ 143లో సుమారు 18 ఎకరాల భూములను ఆక్రమణలకు గురయ్యాయని, వాటిని రైతులకు ఇవ్వాలని రైతు సంఘ నాయకులు కోరారు. శుక్రవారం రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు మాట్లాడారు. చిన్ని నీలావతి గ్రామానికి చెందిన ఉజ్జుడు మెట్ట రైతు నాయకుడు సౌర లక్ష్మణరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో నూతనంగా ఏర్పాటు అయిన ఎన్డీయే ప్రభుత్వం చొరవ చూపి రైతులకు న్యాయం చేయాలని కోరారు. భూముల ఆక్రమణలపై సుదీర్ఘ కాలం నుంచి రైతులతో పాటు వామపక్ష రైతు సంఘాలు సమన్వయంతో పోరాటం చేశామని, గడిచిన ప్రభుత్వంలో చిన్న చిన్న ఇబ్బందులు వచ్చినా వాటిని అధిగమించి ముందుకు సాగామన్నారు. ఉజ్జుడు మెట్టకు సంబంధించి సాగులో ఉన్న రైతుల పేరిట 1బి, అడంగల్ వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని ప్రజా ప్రతినిధులకు, ప్రభుత్వ అధికారులను కోరారు. అనంతరం భవిష్యత్తు కార్యాచరణ కోసం రైతు సంఘం నాయకులు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీను, లక్ష్మణరావు, సుందరమ్మ, సిపిఐ నాయకులు చాపర వేణుగోపాల్, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు మద్దిల రామారావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు వంకల మాధవరావు, సిపిఎం నాయకులు యన్ గణపతి లు పాల్గొన్నారు.





## లబ్బలో ఎరువుల పంపిణీ

**కొత్తూరు, జులై 12 (వార్త):** లబ్బ రైతు భరోసా కేంద్రంలో రైతులకు వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసి వర ప్రసాద్ రావు శుక్రవారం ఎరువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయాధికారులు గ్రామాల్లో సభలు నిర్వహించి రైతులకు నూతన సాగు విధానంపై అవగాహన కల్పిస్తే సత్ఫలితాలు వస్తాయన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీపై రైతులు వినియోగించుకోవాలని కోరారు. వ్యవసాయ మంత్రిగా జిల్లాకు చెందిన అచ్చెన్నాయుడు ఉన్నారని, ఇది మన జిల్లావాసుల అదృష్టమన్నారు. రైతుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో పాలక రామ్మోహన్‌రావు, నిమ్మక మంగులు, కొయిలాపు సంజీవరావు, సర్పంచ్లు సవర మల్లేష్, సవర ఫల్గుణరావు, పడాల వెంకటకృష్ణ, గవర ఉమ మహేశ్వర రావు, బర్రి గోవిందరావు, దుప్పల వాసు, గూనాపు రాధాకృష్ణ పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతకు సహకరించండి



**హిరమండలం, జులై12 (వార్త):** పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలని హిరమండలం మేజర్ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ అధికారి వై.శ్రీరామచంద్రమూర్తి కోరారు. శుక్రవారం హిరమండలం మేజర్‌పంచాయతీ పరిధిలో కాలువల్లో పూడిక తీతలు, దోమల నియంత్రణకు చర్యలు చేపట్టారు. రానున్న వర్షా కాలం సీజన్‌లో ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ముందుస్తు చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రభుత్వం అందజేసిన చెత్త బుట్టలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగించాలని కోరారు. ఈయనతో పాటు జూనియర్ సహాయకులు ఎ.నర్సింగరావు, సిబ్బంది ఉన్నారు.

## ట్రిపుల్ ఐటీకి కరవంజ ఆదర్శ పాఠశాల విద్యార్థుల ఎంపిక




**జలుమూరు, జులై 12 (వార్త):** కరవంజ ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ గణేశ్ పట్నాయక్ తెలిపారు. చింతు సంజన, గుంటముక్కల గీతిక, వాన ఢిల్లేశ్వరరావు, బి.షర్మిల, తమ్మినేని తేజశ్విని, గొల్లంగి సుస్మ, గొల్లంగి తరుణ్, బోర మమతకుమారికి సీట్లు లభించాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

## ట్రిపుల్ ఐటీకి 13 మంది ఎంపిక

**పలాస, జులై 12 (వార్త):** పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 13 మంది విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారనిప్రధానోపాధ్యాయుడు డి.దాశరథి, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు టి.చిట్టిబాబు తెలిపారు. నూజివీడు, శ్రీకాకుళం, ఒంగోలు ఐఐఐటి కళాశాలలకు ఎంపికయ్యారని చెప్పారు. మేఘన మహరణ (592) నూజివీడుకు, మౌనిక పాత్రో (589) నూజివీడు, దీర్ఘాసి రాకేష్ (587) శ్రీకాకుళం, పొందర చందు బెహరా (583) నూజివీడు, డొక్కరి యుగంధర్ (580) నూజివీడు, బోయిన తన్మయి (577) శ్రీకాకుళం, సకలబత్తుల తుసాంత్ (575) శ్రీకాకుళం, కింతలి నాగ అభినయ్ (572) శ్రీకాకుళం, గున్న సాద్విక్ (571) ఒంగోలు, కొవ్వూరు మానస ( 570 ) శ్రీకాకుళం, బొమ్మాళి శంకరరావు (570) ఒంగోలు, మద్దు సుస్మిత (569) ఒంగోలు, సకలభక్తుల వంశి (456/500) పిహెచ్సి కోటాలో ఎంపికైనట్లు పేర్కొన్నారు. విద్యార్థులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

## ఎలుగు దాడిలో గాయపడిన మహిళకు అండగా జనసేన

**పలాస, జులై 12 (వార్త):** అనకాపల్లి గ్రామానికి చెందిన చిడిపల్లి కూర్మారావు ఇటీవల ఎలుగు బంటి దాడిలో మృతి చెందడం, ఆయన భార్య సావిత్రి గాయాలపాలైన విషయం తెలిసిందే. చికిత్స పొందుతున్న సావిత్రిని శుక్రవారం పలాస కాశీబుగ్గ మాజీ మున్సిపల్ చైర్మన్, జనసేన పార్టీ నాయకులు కోత పూర్ణచంద్రరావు కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబానికి జనసేన పార్టీ అండగా ఉంటుందని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు గ్రామానికి వెళ్లి సావిత్రిని కలిశానని తెలిపారు. సంఘటన జరిగిన వెంటనే అటవీశాఖ స్పందించి బాధిత కుటుంబానికి ఐదు లక్షలు రూపాయలు అందజేస్తామని ప్రకటించారని అందులో భాగంగా రెండు లక్షల 50 వేల రూపాయలు మాత్రమే సావిత్రి కుటుంబానికి అందించారని తెలిపారు. మిగిలిన రెండు లక్షల 50 వేల రూపాయలను మరో వారం రోజుల్లో బాధిత కుటుంబానికి అందజేస్తామని అటవీ శాఖ అధికారి దుర్గారావు తెలిపారని పూర్ణచంద్రరావు చెప్పారు.

ఈయనతో పాటు వజ్రపుకొత్తూరు మండలం జడ్పీటీసీ ప్రతినిధి పుక్కళ్ళ ఉమా మహేష్(శంకర్) గుణుపల్లి గ్రామ జనసేన అధ్యక్షులు గండుపల్లి ఈశ్వర రావు, చెన్నూరు నాగరాజులు ఉన్నారు.

## దోమలను నివారిస్తే వ్యాధులు దూరం

**నరసన్నపేట/జలుమూరు, జులై 12 (వార్త):** దోమలు వ్యాప్తితోనే వ్యాధులు సంక్రమించే పరిస్థితులు ఏర్పడతాయని నరసన్నపేట హౌసింగ్ ఏఈ శంకరరావు తెలిపారు. శుక్రవారం కలెక్టర్ ఆదేశాల మేరకు డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా కోమర్తి పంచాయతీలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. నీటి కుంటలపై దోమల నివారణ మందులను పిచికారి చేశారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ పరిసరాలతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. ఇంటి ముందు మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. అలాగే నరసన్నపేట మేజర్ పంచాయతీలోని పలు వీధుల్లో పంచాయతీ



కార్యనిర్వహణాధికారి ఎస్.చిన్నారావు ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చేపట్టారు. మంగళ, శుక్రవారాలలో డ్రైడే నిర్వహిస్తామన్నారు.

## కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు

### వ్యవసాయ ఉపసంచాలకుడు రాజగోపాల్

**హిరమండలం, జులై12 (వార్త):** కౌలు రైతులందరికీ గుర్తించి వారికి ప్రభుత్వం అందజేస్తున్న గుర్తింపు కార్డులను అందజేస్తున్నామని కొత్తూరు వ్యవసాయ ఉపసంచాలకుడు బి.రాజగోపాల్ అన్నారు. శుక్రవారం మర్రిగూడ రైతు సేవా కేంద్రంలో కౌలు రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 2 నుంచి 13 వరకు సమావేశాలు నిర్వహించి కౌలు రైతులందరికీ సిసిఆర్‌సి కార్డులను అందజేస్తున్నామన్నారు. ఇందుకు భూ యజమాని ఏ రైతుకు కౌలుకు ఇస్తారో సంబంధిత భూ యజమానికి రెండున్నర ఎకరాల భూమి ఉండాలని, కౌలు రైతు ఎకరా భూమి కౌలుకు తీసుకోవాలని, ఎస్సీ,ఎస్టి,బీసి వారే అర్హులన్నారు. రైతు భరోసా పథకాన్ని అన్నదాత సుఖీభవ పథకంగా ప్రభుత్వం మార్చిందని తెలిపారు. భూసార పరీక్షలు నిర్వహించిన రైతులకు వాటికి సంబంధించిన పరీక్షకు పత్రాలను





అందజేయటం జరుగుతుందన్నారు. రైతు సేవా కేంద్రాల్లో ప్రతీ సమాచారాన్ని సేకరించాలని ఆమె కోరారు. సమావేశంలో మండల వ్యవసాయాధికారి బి.సంధ్య, సర్పంచ్, ప్రజా ప్రతినిధులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

### సాగు హక్కు పత్రాలతో రైతులకు మేలు

**నరసన్నపేట/జలుమూరు, జులై12(వార్త):** సాగు హక్కు పత్రాలతో రైతులకు ఎంతో మేలు కలుగు తుందని వ్యవసాయ శాఖ అధికారి సునీత అన్నారు. నరసన్నపేట మండలంలోని రావులవలస రైతు సేవా కేంద్రంలో శుక్రవారం కౌలు రైతులకు పంట సాగుదారు హక్కులపై అవగాహన కల్పించారు. భూ యజమానులకు కూడా ఎటువంటి ఇబ్బంది ఉండదని, ఈ పంట హక్కు పత్రం కేవలం 11 నెలల కాలానికి మాత్రమే వర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## తల్లికి వందనం ప్రభుత్వ పాఠశాలలకే వర్తింపజేయండి

**హిరమండలం, జులై12 (వార్త):** రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకే వర్తింపజేసి, ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మజ్జి మదన్ మోహన్ కోరారు. శుక్రవారం మండలంలో ఏపిటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా హిరమండలం, అవలంగి, తంప, కేజీబివి పాఠశాలల పరిధిలో పర్యటించి ఉపాధ్యాయుల సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సంఘటితంగా ఉండాలన్నారు. పిపిఎఫ్, ఏపిజిఎల్ఐ వంటి అంశంపై ప్రభుత్వం తీసుకున్న జీవో నెంబరు 117 రద్దు అంశంపై పోరాటానికి సిద్ధం కావాలన్నారు. సమావేశంలో ఏపిటిఎఫ్ మండల అధ్యక్షుడు ఎ.సింహాచలం, కార్యదర్శి ఎం.వేణుగోపాలరావు, సభ్యులు జి.రమేష్, డి.రమేష్, పి.చక్రధర్‌లతో పాటు జిల్లా కార్యదర్శి ఎం.గంగేశ్వరి, మాజీ అధ్యక్షుడు కొర్ను సింహాచలం, పి.చిట్టయ్య, ఎన్.షణ్ముఖరావు పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## ఇళ్ల పట్టాల పంపిణీలో చేతివాటం



**పలాస, జులై 12 (వార్త):** వైసీపీ ప్రభుత్వంలో జగన్ కాలనీ పేరుతో ఇచ్చిన జగనన్న ఇళ్ల పట్టాలు పంపిణీలో అవకతవకలు జరిగాయని, వాటిపై దృష్టి సారించాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆదేశించారు. పలాస టీడీపీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం హౌసింగ్ అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్టీఆర్ గృహాలకు సంబంధించిన బిల్లులు ఎందుకు చెల్లించలేదని ప్రశ్నించారు. జగనన్న ఇళ్ల పట్టాలకు సంబంధించిన వివరాలు తమకు అందజేయాలని కోరారు. సమావేశంలో హౌసింగ్ పిడి నగేష్, డీఈ అప్పారావు, ఏఈలు వైకుంఠ రావు, రాంబాబు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# స్వర్ణోత్సవ మహాసభలను జయప్రదం చేయండి

* యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు

**మందస, జులై 12 (వార్త):** శ్రీకాకుళం జిల్లాలోని మందసలో స్వర్ణోత్సవ మహాసభలు జరుగనున్నాయని, ఈ మహాసభలను జిల్లాలో ఉపాధ్యాయులు, విద్యా రంగ నిపుణులు జయప్రదం చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు కోరారు. మందసలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడడం, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం, పలు అంశాలపై తీర్మానాలు, చర్చలు ఉంటాయని తెలిపారు. ప్రస్తుతం పదవ తరగతి విద్యార్థులకు మారిన టెస్ట్ బుక్‌లో ఉన్నటువంటి కంటెంట్, పాఠాలు భవిష్యత్తులో విద్యార్థులకు ఏమాత్రం ఉపయోగపడే విధంగా లేవని, దీనివల్ల విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం మారిన 10వ తరగతి సోషల్ టెస్ట్ బుక్‌లో 258 పేజీలు ఉంటే 167 పేజీలు యూరోపియన్ చరిత్రకు కేటాయించి, రాష్ట్ర చరిత్ర కు అత్యంత తక్కువ పేజీలు ఇవ్వడం విద్యార్థులకు ఎలా ఉపయోగమో చెప్పాలని కోరారు. గత సంవత్సరం 9వ తరగతి హిందీ పుస్తకం చాలా ఇబ్బందికరంగా ఉందని, ఉపాధ్యాయులకు కూడా అర్థం చేసుకోలేని ఉత్తర భారతదేశం మాండలికాలు ప్రవేశపెట్టడం వల్ల విద్యార్థులను, ఉపాధ్యాయులను గందరగోళంనకు గురి చేసిందన్నారు. గతంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చిన, ఈ సంవత్సరం పదవ తరగతి టెస్ట్ బుక్ అదే పద్ధతిలో ముద్రించటం విద్యార్థులకు హిందీ భాష పట్ల ఆసక్తిని తగ్గించే ప్రక్రియను చేపట్టారనే అనుమానాన్ని వ్యక్తపరిచారు. భౌతిక శాస్త్రంలో మూలకాల వర్గీకరణ, పరమాణు నిర్మాణం, రసాయన బంధం లాంటి పాఠాలు తొలగించి వేయటం అత్యంత దారుణమని విమర్శించారు. పిల్లలకి శాస్త్రీయమైన



దృక్పథాన్ని అలవర్చే పాఠ్యాంశాలను తీసివేయడం సరికాదన్నారు.. గణిత సబ్జెక్టులో భవిష్యత్ పోటీ పరీక్షలకు సిద్ధపడే విద్యార్థులకు ఉపయోగపడే విధంగా లేవని తెలిపారు. ఇప్పటికైనా పాత పాఠ్యాంశాలను తిరిగి చేర్చాలని, పిల్లల్లో సృజనాత్మకత ,శాస్త్రీయ దృక్పథాన్ని పెంపుదల కోసం ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించే పాఠ్యంశాలను తొలగించడం సరికాదని తెలియజేశారు. ఒరియా మీడియం విద్యార్థులకు చాలాచోట్ల తెలుగు ఉపాధ్యాయులచే బోధన జరుగుతున్న విషయం విస్మయ పరిచే విధంగా ఉంది అని అన్నారు. రానున్న డీఎస్సీలో ఒరియా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ .కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఈరోజు ప్రాథమిక పాఠశాల వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైనదని, ప్రభుత్వం తీసుకున్న ఆనాలోచిత, ఏకపక్ష విధానాలు ఒక కారణం కాగా ఇప్పుడు కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం వెంటనే స్పందించి జీవో 117ను రద్దు చేయాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యను కాపాడుకోవడం కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. శ్రీకాకుళం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్. బాబూరావు, బి.శ్రీరామమూర్తి మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య కోసం ఉపాధ్యాయుల అవసరమైతే ఒక గంట సమయాన్ని అదనంగా కేటాయించాలని, విద్యార్థులు అందరికీ చదవడం రాయడం నేర్పించే బాధ్యత తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సహాధ్యక్షుడు కె.దాలయ్య, జిల్లా కార్యదర్శులు గున్న రమేష్, వై.వాసుదేవరావు, బి.శంకర్రావు, ఎం.మురళి ప్రకాష్, రాష్ట్ర కౌన్సిలర్లు గుంట కోదండరావు, బి.చిట్టిబాబు, మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జగదీష్ బడిత్య, దాసరి ఈశ్వరరావు సీనియర్ నాయకులు కె.మాధవరావు, జయరాం మాలి, ఎల్.డిలేశ్వరరావు, సురేంద్ర పండా, ఉన్నత పాఠశాలల జే రవికుమార్, ఎన్ తారకేశ్వరరావు, ఎ.కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## ఏదీ స్వచ్ఛత...
# ఎక్కడ సంపద?

* కేంద్రాల నిర్వహణ శూన్యం
* క్షేత్రస్థాయిలో లోపించిన పర్యవేక్షణ

**మందస, జులై 12 (వార్త):** 'ప్రతి పల్లెలో సంపూర్ణ స్వఛ్చత సాధించేలా ఇంటింటా చెత్త సేకరించి, దాని నుంచి సంపద సృష్టించి.. పంచాయతీల ఆదాయం పెంచుకోవాలసిన పథకం నిరుపయోగంగా మారిందని జనసేన నాయకులు ఆరోపించారు. ఈ మేరకు ఒక వినతిపత్రాన్ని పంచాయితీ కార్యదర్శి బమ్మిడి నవీన్ కుమార్ కు అందజేశారు. గ్రామాలే లక్ష్యంగా మండలంలో పలుచోట్ల ఏర్పాటు చేసిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు నిరుపయోగంగా మారాయి. గ్రామాల్లోని తడి, పొడి చెత్తను కేంద్రాలకు తరలించి, సేంద్రియ ఎరువులు తయారుచేసి తద్వారా అదనపు ఆదాయం సాధించాలనే లక్ష్యంతో వాటిని ఏర్పాటు చేసినా.. ఆ దిశగా అడుగులు పడడం లేదు. వాటి కోసం లక్షలాది రుపాయలు వెచ్చించినా లక్ష్యం నెరవేరడం లేదు. విషయానికి వస్తే జగనన్న స్వచ్ఛత కేంద్రాలు ఎక్కడా లక్ష్యానికి అనుగుణంగా నిర్వాహణ జరగడం లేదు. చాలా కేంద్రాలు వినియోగానికి దూరంగా ఉన్నాయి , పంచాయతీల్లో నిరుపయోగంగా ఉన్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను వినియోగంలోకి తేవాలని కోరుకుంటున్నాం. వెంటనే క్లాప్ మిత్ర నియమించి తడి చెత్త పొడి చెత్త నుంచి కేంద్రాలను ఉపయోగించి సంపద సృష్టి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గత ప్రభుత్వ హయాం నుంచి పనిచేయడం లేదన్నారు. కార్యక్రమం లో జనసేన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సంయుక్త కార్యదర్శి దిలీప్ కుమార్ పాణిగ్రాహి, గుసిరి కిరణ్ కుమార్, బమ్మిడి మహేష్, దున్నహరి, జయా బెహరా కూడా పాల్గొన్నారు.

## నియోజకవర్గం అభివృద్ధిపై
# కలెక్టర్‌కు ఎమ్మెల్యే శిరీష వినతి

**పలాస, జులై 12 (వార్త):** పలాస నియోజకవర్గ ఎమ్మెల్యే గౌతు శిరీష శుక్రవారం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌ను శుక్రవారం కలిశారు. నియోజకవర్గ అభివృద్ధిపై కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. పలాస నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో మత్స్యకార యువతకు సీమెన్/మార్చెంట్ నేవి ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలని కోరారు, సుదూర ప్రాంతాలకు వెళ్లి కోచింగ్ తీసుకుంటున్న నిరుద్యోగ యువతకి ఒక కోచింగ్ సెంటర్ను అందుబాటులోకి తేవాలన్నారు. గతంలో స్థలా భావం కారణంగా ఆగిపోయిన వ్యవసాయ కృషి విజ్ఞాన కేంద్రం పనులు ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. ప్రభుత్వంతో సెంటర్ ఆఫ్ ఎక్సెన్స్ హార్టికల్చర్ డిపార్ట్మెంట్తో ఏర్పాటు చేసి జీడి రైతులకు జీడి పరిశ్రమకు అవసరమైన పరిశోధనలతోపాటు ఉత్పత్తులను మరింత పెంచడానికి ఉద్దేశించిన కార్యక్రమాలను వేగవంతం చేయాలంటే అవసరమైన ప్రభుత్వ భూమి ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో ఏపీఐఐసీకి కేటాయించిన 61 ఎకరాలు భూమి సమస్యలను త్వరితగతిన పరిష్కరించి చిన్న పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలని కోరారు. భూకబ్జాలను పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తికి నిధులు కేటాయించాలన్నారు.



## ట్రిపుల్ ఐటీకి స్వర్ణ భారతి విద్యార్థిని



**ఇచ్ఛాపురం, జులై 12 (వార్త):** నూజివీడు ట్రిపుల్ ఐటీకి స్థానిక స్వర్ణ భారతి విద్యార్థిని తాడి రోజా ఎంపికయ్యింది. ఈమె పదో తరగతిలో పట్టణ పరిధిలో ఉత్తమ మార్కులు సాధించింది. తండ్రి గణేశ్ రెడ్డి ఏమరన్ బ్యాటరీ ఏజెన్సీ నిర్వహిస్తున్నారు. సీటు సాధించడం పట్ల విద్యా సంస్థలు చైర్మన్ చాట్ల తులసీ దాస్ రెడ్డి అభినందనలు తెలియజేశారు.

## ట్రిపుల్ ఐటీకి బుడితి విద్యార్థిని ఎంపిక

**సారవకోట/జలుమూరు, జులై 12 (వార్త):** బుడితి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని మాసవరపు మధుశ్రీ నూజివీడు ట్రిపుల్ ఐటీకి ఎంపికైందని ప్రధానోపాధ్యాయుడు మాధవరావు తెలిపారు. ఆమెను హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

## ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు అభినందన

**మందస, జులై 12 (వార్త):** సొండిపూడి జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుకున్న బి.కావ్య, వై.రోజా ఎంపికయ్యారు. వీరిని జ్ఞాపికలతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.సుందర్ సాల్మన్, ఎస్.అప్పారావు, ఎన్.కరుణాకర్, ఎస్.నారాయణరావు, పి.చంద్రశేఖర్, కె.వెంకటరమణ, ఎస్.విజయ్, ఆర్.చంటిబాబు, వై.తులసీదాస్, బి.జోత్స్న పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై శిక్షణ

**మందస, జులై12 (వార్త):** మందస మండలంలోని హంసరాలి పంచాయతీ, పెట్టువ గ్రామంలో పీఎం జన్ మన్ పీవిటిజి విడివికె సభ్యులకు ఈడీపీ, ఈఏపీ పథకాలపై శిక్షణా కార్యక్రమం ఏపీఎం గొడబ ప్రసాదరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమం లో ఏపీఎం ప్రసాదరావు మాట్లాడుతూ సిద్ధి యాప్ పోర్టల్ లో మన సభ్యులు అందరు అప్డేట్ చేసుకోవాలని, అటవీ ఉత్పత్తులను మీ విడివీకే కి అందిన టూల్స్ ద్వారా మీరు ఉపయోగించుకొని మెరుగు అయిన లాభాలను పొందగలరు అని తెలిపారు ఈ కార్యక్రమం లో ఏపీఎం ప్రసాదరావు, సీసీ తేజ, వీవోఏ కళావతి, విడివకె సభ్యులు హాజరయ్యారు.

## టీడీపీ నాయకుడు దాసరి శ్రీరాములు మృతి



**మందస, జులై12(వార్త):** సువర్ణపురం గ్రామా నికి చెందిన తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు దాసరి శ్రీరాములు ఆకస్మికంగా మృతి చెందారు. పార్టీలో మంచి వ్యక్తిగా, అంకితభావం కలిగిన నాయకునిగా ఆయన గుర్తింపు తెచ్చుకున్నారు. శ్రీరాములు మృతికి మందస మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రగాఢ సాను భూతిని తెలిపారు. మృతుని కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం కల్పించాలని, శ్రీరాములు గారి ఆత్మకి శాంతి చేకూరాలని వారు కోరారు.

## ఉపాధ్యాయ సమస్యలు
# పరిష్కరించండి

**ఇచ్ఛాపురం, జులై 12 (వార్త):** మండలంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డీటీఎఫ్ అధ్యక్షుడు చింతాడ పార్వతీశం కోరారు. శుక్రవారం ఎమ్మెల్యే బెందాళం అశోక్‌ని ఇచ్ఛాపురం మండల డీటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చింతాడ పార్వతీశ్వరరావు, పూజారి రమణమూర్తి కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండలంలోని ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంక్షేమానికి ఈ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.



# వాహనదారులు నిబంధనలు పాటించాలి

**నరసన్నపేట/జలుమూరు, జులై12 (వార్త):** వాహనచోదకులు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని నరసన్నపేట సీఐ బి.ప్రసాద్‌రావు, ఎస్సై అశోక్ బాబు తెలిపారు. నరసన్నపేటలో శుక్రవారం ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతి ఒక్క ద్విచక్ర వాహనచోదకుడు హెల్మెట్ ధరించాలన్నారు. హెల్మెట్ ధరించకపోవడం వల్ల ఎక్కువగా ప్రమాదాల్లో తలకు గాయమై మృతి చెందుతున్నారని నివేదికలు వస్తున్నాయని చెప్పారు. కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.



Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413

## ధర్మపురంలో డ్రై డే



ఇచ్ఛాపురం, జూలై 12, (వార్త): ఇటీవలే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వైద్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వప్న, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది నీరజ తదితరులు పాల్గొన్నారు.

## ఖైనీ, గుట్కా, మత్తు పదార్థాల
# అక్రమ రవాణా అరికట్టాలి

### ఏఐవైఎఫ్ డిమాండ్




ఇచ్ఛాపురం, జూలై 12, (వార్త): అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా శుక్రవారం ఇచ్ఛాపురం పట్టణ కేంద్రంలో అఖిలభారత యువజన సమాఖ్య శ్రీకాకుళం జిల్లా సమితి ఆధ్వర్యంలో ఇచ్ఛాపురం కేంద్రంగా జరుగుతున్న మత్తు పదార్థాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ర్యాలీ, మానవహారం స్థానిక బస్టాండ్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజాడ యుగంధర్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోరు వాసు, కొన్న శ్రీనివాసరావులు మాట్లాడుతూ ఇచ్ఛాపురం కేంద్రంగా ఒరిస్సా సరిహద్దుల ద్వారా అనేక ప్రాంతాల నుండి మత్తు పదార్థాలు, గుట్కా, ఖైనీ వ్యాపారాలు కొనసాగుతున్నాయని వాటిని నిలువరించడంలో ప్రభుత్వ అధికారులు, పోలీసు వ్యవస్థ జాప్యం చేస్తున్నాయని అన్నారు. భారతదేశంలో యువత ఎక్కువమంది ఉన్నప్పటికీ ఈ మత్తు పదార్థాల ద్వారా దేశంలో ఆదాని,అంబానీ లాంటి కార్పొరేట్ వ్యక్తులకు పోర్టులు అప్పగించి ఆ పోర్టుల ద్వారా డ్రగ్స్, హెరాయిన్, కోకాయిన్ లాంటి మత్తు పదార్థాలు దేశవ్యాప్తంగా యువత వద్దకు చేరే విధంగా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారని వారన్నారు. తక్షణమే ఇచ్ఛాపురం కేంద్రంగా జరుగుతున్న మత్తు పదార్థాల వ్యాపారాన్ని, గుట్కా, ఖైనీ అమ్మకాన్ని నిషేధించాలని లేనియెడల అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ప్రత్యక్ష, పరోక్ష పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు సిద్ధార్థ, రామ్ కుమార్, కిషోర్ విద్యార్థులు పాల్గొన్నారు. స్వర్ణ భారతి విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థలు చైర్మన్ చాట్ల తులసీ దాస్ రెడ్డి పాల్గొన్నారు.

## అలరించిన నాట్య ప్రదర్శన



ఇచ్ఛాపురం, జూలై 12, (వార్త): జగన్నాథ స్వామి రథయాత్ర ఉత్సవాలలో భాగంగా వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ చిన్నారులచే శాస్త్రీయ నృత్యాలు, కూచిపూడి, భరతనాట్యం, జానపద గీతాలు, ఒరియా సంబల్ పురి నృత్యాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో 50 మంది నాట్య కళాకారులు పాల్గొన్నారు. నాట్య గురువు శృతి పట్నాయక్ అకాడమీ అధ్యక్షులు చిన్నా గురుస్వామి దంపతులు ఆధ్వర్యంలో కార్యక్రమం సాగింది. అలాగే శుక్రవారం సాంస్కృతిక కార్యక్రమం వీనుల విందుగా జరిగింది. గాత్రంపై లావణ్య, జీవిత కీబోర్డుపై బుగత జగన్, తబలాపై నిత్యానంద బాధిత్యాలు వాయిద్య సహకారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## కౌలు రైతుల సమస్యల
# పరిష్కారానికే సదస్సులు



వీరఘట్టం జూలై 12 (వార్త): కౌలు రైతుల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని, దీన్ని రైతులు కౌలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి పొన్నాడ నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండలంలోని బొడ్లపాడు గ్రామం లో కౌలు రైతులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మేలు చేయాలనే దృక్పథంతో ముందుకు సాగుతుందని రైతులకు అండగా ప్రభుత్వం ఉంటుందని ఆయన అన్నారు. రైతులకు అవసరమయ్యే విత్తనాల నుంచి ఎరువులు, పనిముట్లు ఇతర సదుపాయాలను ప్రభుత్వం రైతులకు సమకూరుస్తుందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పి. కృష్ణ వంశి, వీఆర్వో పొన్నాడ వెంకట, రఘు కుమార్, కీర్తి సుధ, ఉమ్మడి శ్రీకాకుళం జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి, గ్రామ జనసేన నాయకులు జనసేన జాని, సచివాలయ సిబ్బంది రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అచ్చెన్నాయుడుకు ఎమ్మెల్యేలు గొండు శంకర్, ఎంజీఆర్ అభినందనలు





శ్రీకాకుళం టౌన్ జూలై 12 (వార్త): రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన కింజరాపు అచ్చెన్నాయుడుకు శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని టెక్కలి నియోజక వర్గం నుంచి విజయం సాధించిన అచ్చెన్నాయుడుకు, వ్యవసాయధారితమైన జిల్లా అభివృద్ధికి దోహద పడే విధంగా కీలకమైన వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధక శాఖలను అప్పగించిన విషయం విధితమే. ఈ మేరకు శుక్రవారం సచివాలయంలోని తన ఛాంబర్లో బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గొండు శంకర్ పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటికే తన అభ్యర్ధన మేరకు నియోజకవర్గం పరిధిలో సాగునీటికి సంబంధించి ఎత్తిపోతల పథకాలు, సాగునీటి కాలువల మరమ్మతులకు అచ్చెనాయుడు నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కృత్ణతపూర్వకంగా గొండు శంకర్ దుస్సాలువతో సత్కరించారు.

## ప్రతి శుక్రవారం ఫ్రైడే ..డ్రైడే పాటించాలి

### ఏ.పి.ఎం. ఫైడి కూర్మారావు



ఆమదాలవలస, జూలై 12 (వార్త): గ్రామీణ ప్రాంతంలో పరిసరాల పరిశు భ్రతలో భాగంగా మండలంలో గల మహిళలందరూ ప్రతీ శుక్రవారం కూడా ఫ్రైడే.. డ్రైడేగా పాటించాలని వెలుగు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు మహిళలకు పిలుపునిచ్చారు. శుక్రవారం వంజంగి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సంఘం మహిళల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సీజనల్ వ్యాధులు డయేరియా, మలేరియా, డెంగ్యూ ,తదితర వ్యాధుల బారిన పడకుండా గ్రామాల్లో చెత్త పెంట కుప్పలను నివాస ప్రాంతాలకు దూరంగా ఉంచాలని సూచించారు. ఈ వర్షాకాలంలో ఇంటిలో గాని, వీధిలో గాని, గ్రామంలో ఎక్కడా నీడ ప్రదేశాలలో నీటి నిల్వలు ఉండకూడదని తెలిపారు. ఇంటిలో ఫ్రిజ్జు క్రింద గాని, వాటర్ ట్యాంకుల దగ్గర గాని, అన్ని నీటి నిల్వలను కనీసం వారానికి ఒకసారి జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ప్రతీ శుక్రవారం ఫ్రైడే.. డ్రైడేగా పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం వి.వో.ఏ. శ్రీదేవి, క్లస్టర్ కోఆర్డినేటర్లు రమణ, చంద్రరావు, రామప్పడుతోపాటు స్వయం శక్తి, మహిళా రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆమదాలవలస, జూలై 12 (వార్త): ఆమదాలవలస మండలంలో తొగరాం సబ్ స్టేషన్‌లో విద్యుత్ మరమ్మత్తులు నిర్వహించునందున శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈఈ బయ్యన్నయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ లో మరమ్మతులు నిర్వహించడంతో దూసి, జీకే వలస 11కేవీ ఫీడర్లలో పరిధిలో ఉన్న గ్రామాలన్నింటికీ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలియజేశారు. ఈ విషయాన్ని వినియోగదారులు గమనించి సహకరించగలరని కోరారు.

## మోటార్ వాహనాల
# చట్టాలపై అవగాహన అవసరం




ఇచ్ఛాపురం, జూలై 12 (వార్త): మోటార్ వాహన చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని మండల లీగల్ సెల్ సర్వీసెస్ కమిటీ సభ్యుడు క్రాంతి అన్నారు. స్థానిక స్వర్ణ భారతి జూనియర్ మరియు డిగ్రీ కాలేజ్ ఆవరణలో విద్యార్థులకు మోటార్ వాహనం చట్టంపై అవగాహన కల్పించారు.

హెల్మెట్ ధరించాలని రోడ్డు భద్రత నిబంధన పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ చాట్ల తులసి దాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ సందీప్, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## కలెక్టర్‌ను కలిసిన జనసేన నాయకుడు

ఆమదాలవలస, జూలై 12 (వార్త): ఆముదాలవలస జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్రావు శుక్రవారం నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన స్వప్నిల్ దినకర్‌ను కలెక్టర్ ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజవర్గం పరిస్థితులపై వివరించారు. ఆయన వెంట సరుబుజ్జిలి మండల నాయకులు పైడి మురళీమోహనరావుతో పాటు జనసైనికులు పాల్గొన్నారు.

# శభాష్ శంకర్

## ఎమ్మెల్యే గొండు శంకర్‌ను అభినందించిన సీఎం



శ్రీకాకుళం టౌన్ జూలై 12, (వార్త): ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము కానివ్వకుండా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. అమరావతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును శాసనసభ్యులు గొండు శంకర్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా రికార్డు మెజారిటీతో గెలుపొందడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ అయనను సీఎం అభినందించారు. కూటమి ప్రభుత్వంపై ప్రజానీకం ఎన్నో ఆశలు పెట్టుకుందని, ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని బాధ్యతగా తీసుకుని నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేయాలని, ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని భరోసానిచ్చారు. ఎమ్మెల్యే గ ఎన్నికైన నాటి నుంచి నియోజకవర్గంలో గొండు శంకర్ పనితీరును అయన ప్రశంసించారు. అల్ ది బెస్ట్ అంటూ చంద్రబాబు అభినందనలు తెలిపారు.



## అక్రమ మద్యం అమ్మకాలపై ఉక్కుపాదం

వీరఘట్టం జూలై 12 (వార్త): అక్రమ మద్యం అమ్మకాలపై ఉక్కు పాదం మోపాలని పాలకొండ డి.ఎస్.పి జి.వి కృష్ణారావు సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం పోలీస్ దాడుల్లో పట్టుబడిన సారాను ధ్వంసం చేయించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అక్రమ మద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. దీనిపై ప్రత్యేక నిఘ ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. పోలీస్ దాడుల్లో ఇరవై ఏడు కేసుల్లో పట్టుబడిన 354 లీటర్ల నాటు సారాను, ఆరు కేసుల్లో పట్టుబడ్డ 23.4 లీటర్ల మద్యం బాటిల్లను వీరఘట్టం మండలం యు వెంకంపేట గ్రామ సమీపంలో పట్టుబడిన మద్యాన్ని ధ్వంసం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై ఎస్ కే ఫక్రుద్దీన్, సిబ్బంది ఉన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి


*వారంలో ఒక రోజు డ్రై డేగా పాటించాలి
*సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
*జిల్లా ప్రజలకు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపు



**శ్రీకాకుళం, జూలై12 (వార్త):**పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం డ్రై డే సందర్భంగా కలెక్టర్ బంగ్లా రోడ్డు, తదితర ప్రాంతాల్లో ఆయన పర్యటించి ఆయా ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతీ శుక్రవారం డ్రై డే గా పాటించాలని చెప్పారు. దోమలకు నిలయమైన, అవి జన్మించే ప్రదేలను శుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. ఇళ్లు, ఇంటి చుట్టూ ఉన్న రుబ్బురోలు, శంపులు, టైర్లు, కూలర్లు, వాడి పడేసిన పాత్రలు, నీళ్ల ట్యాంకులు, కుండలు, డబ్బాలు, కొబ్బరి చిప్పలు, తదితరమైన వాటిలో నీరు నిల్వ లేకుండా తీసి పారవేయాలన్నారు. పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని చెప్పారు. ప్రజలకు దీనిపై అవగాహన కల్పించాలని చెప్పారు. శుక్రవారం జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో డ్రై డే గా పాటిస్తున్నట్లు వివరించారు. ఇందులో సంబంధిత శాఖలంతా పాల్గొన్నట్లు చెప్పారు. మురుగు నీరు, కాలువల్లోనే కాకుండా మన ఇళ్లల్లోనే దోమలు పెరుగుతాయని, వాటిని నివారించేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు. ప్రజలంతా తమ బాధ్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. డెంగ్యూ దోమ (ఏడిస్ ఈజిప్ట) ఫ్రెష్ వాటర్ లో కూడా పెరుగుతుందన్నారు. ప్రజలంతా అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మమేకమయ్యారు. దోమలు పెరగకుండా ఇంటిలోను, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. ఈ పర్యటనలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చల్లా ఓబులేసు, డాక్టర్ వెంకటరావు, సంబంధిత ప్రాంత ప్రత్యేక అధికారి ఎసిపి రమణ మూర్తి, వైద్య ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన బీజేపీ నాయకులు

**శ్రీకాకుళం టౌన్, జులై 12 (వార్త):** బీజేపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు శుక్రవారం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి దుశ్శాలువ కప్పి సత్కరించారు.



## పైనాపిల్ ఉప ఉత్పత్తులతో అధిక లాభాలు

ఆమదాలవలస, జూలై 12 (వార్త): అటవీ ప్రాంతంలో సీజన్‌లో విరివిగా పండించే పైనాపిల్ పండుతో ఉప ఉత్పత్తులు తయారుచేసి విక్రయించడం ద్వారా గిరిజన యువత అధిక లాభాలు యువత పొందవచ్చునని కృషి విజ్ఞానం కేంద్రం డాక్టర్ బి.సునీత అన్నారు. శుక్రవారం కృషి విజ్ఞాన కేంద్రంలో చివరి రోజు పైనాపిల్ జామును తయారు చేయడంపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో అటవీ ప్రాంతంలో విస్తారంగా సీజనల్ పంటగా పైనాపిల్ లభిస్తుందని అన్నారు. ఈ పైనాపిల్ లో ఎన్నో విలువైన పోసాక పదార్థాలు ఉన్నాయని ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ కె.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పైనాపిల్ ధర ఎన్నో విలువ ఆధారిత ఉత్పత్తులు తయారుచేసి విక్రయించడం ద్వారా గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి అని అన్నారు. ఉప ఉత్పత్తులు తయారు చేసేందుకు గిరిజన యువతకు తమ కృషి విజ్ఞానం కేంద్రం గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ఆధ్వర్యంలో శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కే.రమేష్, కృష్ణ, మన్యం సహజ ఉత్పత్తిదారుల సంఘం ఎఫ్.పి.ఓ బెండి శంకర్రావు, సీఈఓ ఎం.కృష్ణారావు, బొడ్ గిరిజన యువతి, యువకులు, సీతంపేట, కుషిమిగూడ, గ్రామస్తులు పాల్గొన్నారు.




## సీజనల్ వ్యాధులపై అవగాహన



ఆమదాలవలస, జూలై 12 (వార్త): మండలంలోని నిమ్మతొర్లువాడ పంచాయతీ పరిధిలోని పాత నిమ్మతొర్లువాడ గ్రామంలో సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వర్షాకాలం ప్రారంభమైన తరుణంలో సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక కూటమి నేతలతో కలిసి ఇంటింటికీ వెళ్ళి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జనసేన నాయకుడు పొట్నూరు ప్రసాదరావు మాట్లాడుతూ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నివాస ప్రాంతాల మధ్య మురుగునీటి నిల్వ ఉండరాదని సూచించారు. మురుగునీటి నిల్వల వలన దోమలు వ్యాప్తి చెంది డెంగ్యూ, మలేరియా, డయేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందుతాయి అన్నారు. విరోచనాలు వాంతులు వంటి లక్షణాలు కనిపించినట్టయితే ప్రజలు తక్షణమే అర్బన్ హెల్త్ సెంటర్ ను సంప్రదించాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు కొండలరావు,ఇంజనీరింగ్ అస్టెంట్ కృష్ణ, అగ్రికల్చర్ అసిస్టెంట్ లావణ్య, ఆశావర్కర్ ఉమామహేశ్వరి, అంగన్‌వాడీ గౌరీశ్వరి తదితరులు పాల్గొన్నారు.